www.bestsocialteacher.com don't post these in any other websites

# DAY WISE TESTS – SOCIAL STUDIES – X CLASS EM

## DAY – 12 23-04-2020.

## Lesson 18 : స్వతంత్ర్య భారతదేశం తొలి ముప్పై సంవత్సరాలు 1947-1977

25

www.bestsocialteacher.com

1. ఇచ్చిన వాక్యములలో సరికాని జతను గుర్తించి రాయండి ½M

*ఎ) మొదటి సాధారణ ఎన్నికలు -1952*

*బి) రాష్ట్ర పునర్వవస్థీకరణ కమీషన్ -1953*

*సి) అధికార భాషా చట్టం – 1963*

*డి) బంగ్లాదేశ్ ఆవిర్భావం – 1972.*

జ. బంగ్లాదేశ్ ఆవిర్భావం – 1972. (1971 సరియైనది)

2. క్రింది వానిలో మొదటి జత మధ్య ఉన్న సంభంధమును అనుసరించి రెండవ జతను పూరించుము. ½M

*తెలంగాణా: 2014 : : మేఘాలయ : ?*

జ 1969

3. విభిన్నంగా ఉన్నదానిని గుర్తించండి. ½M

*ఫజల్ అలీ,కె.ఎం. ఫణిక్కర్, హృదయనాథ కుంజ్రు, జవహర్ లాల్ నెహ్రూ*

జ. జవహర్ లాల్ నెహ్రూ ( మిగిలిన వారందరూ స్టేట్ రీఆర్గనైజేషన్ కమీషన్ సభ్యులు)

4. 1947 నుండి 1977 ల మధ్య జరిగిన ఎన్నికలలో అత్యంత కీలకమైన ఎన్నికలు ఏవి? ½M

జ. 1967

5. 'ఎన్నికల విధానాలలో న్యాయస్థానాలకు చోటులేకుండా చేయడం' అనే లక్ష్యంతో చేయబడిన భారత రాజ్యాంగ సవరణ. ½M

జ. 42వ రాజ్యాంగ సవరణ.

6. "1956 జనవరి 26న మనం వైరుధ్యాలతో కూడిన జీవనంలోకి ప్రవేశించబోతున్నాం". ఈ వ్యాఖ్య ఎవరిది? ½M

జ. అంబేద్కర్.

7. జవహర్ లాల్ నెహ్రూ సూచించిన భూ సంస్కరణలేవి? 1M

జ. భూ పరిమితి, కౌలు సంస్కరణలు, జమిందారీ వ్యవస్థ రద్దు.

8. ఎన్నికల కమీషన్ రాజకీయ పార్టీల అభ్యర్ధులకు గుర్తులు కేటాయించడానికి ప్రధాన కారణం ఏమిటి? 1M

జ. ప్రజల నిరక్షరాస్యతా సమస్యను అధిగమించడానికి.

9. ఇక్క డ ఇవ్వబడిన వాక్యములలో క్రింది చిత్రములో గల వ్యక్తికి సంబంధించిన వానిని గుర్తించి జవాబు పత్రములో వ్రాయుము. 1M

*ఎ) గరీబీ హటావో నినాదాన్ని ఇచ్చారు*

*బి) నెహ్రూ మరణం తరువాత భారత ప్రధాని పదవి చేపట్టారు.*

*సి) రాజకీయాలలో వామ పక్షపంథా వైపు తిరిగారు*

*డి) రాజా భరణాలను రద్దు పరిచారు.*

జ. గరీబీ హటావో నినాదాన్ని ఇచ్చారు, రాజకీయాలలో వామ పక్షపంథా వైపు తిరిగారు, రాజా భరణాలను రద్దు పరిచారు.

10. లాల్ బహదూర్ శాస్త్రి గారిలో నీవు ఏ లక్షణాలను ఇష్టపడతావు? 1M

జ. సమస్యా పరిష్కార నైపుణ్యం ( హిందీ వ్యతిరేక ఉద్యమం, అహార ధాన్యాల కొరత సమయంలో) ప్రజాస్వామ్య విలువలకు ఆయన్ ఇచ్చిన ప్రాధాన్యత, మరియు అతని నిజాయితీ ఇవి శ్రీ లాల్ బహదూర్ శాస్త్రి గారిలో నాకు నచ్చిన అంశాలు

11. ఇటీవల కాలంలో ఎక్కువగా చర్చించబడిన జమ్మూ కాశ్మీరు కు సంబంధించిన భారత రాజ్యాంగంలోని అధికరణ ఏది? 1M

జ. 370వ అధికరణ.

12. రెండవ పంచ వర్ష ప్రణాళికా కాలంలో ఏ రంగానికి అత్యధిక ప్రాధాన్యతను ఇచ్చారు. 1M

పరిశ్రమల రంగం

www.bestsocialteacher.com

**13. "అత్యవసర పరిస్థితి భారత ప్రజాస్వామ్యానికి ఎదురుదెబ్బ?" వ్యాఖ్యానించండి.** **2M**

స) అవును. నేను వ్యాఖ్యతో అంగీకరిస్తున్నాను. ఎందుకంటే ఈ కాలంలో ఈ క్రింది సంఘటనలు జరిగాయి.

ఎ) పౌర హక్కులను ఉల్లంఘించే వరుస చట్టాలను ఆమోదించడం ద్వారా ప్రజాస్వామ్యాన్ని నిలిపివేశారు.

బి) ఏకపక్షంగా నిర్బంధించడం, హింసించడం మరియు పౌర స్వేచ్ఛ యొక్క ఇతర ఉల్లంఘనలు జరిగాయి.

సి) మురికివాడల కూల్చివేత మరియు బలవంతంగా కుటుంబ నియంత్రణ ఆపరేషన్లు చేయడం వంటి చర్యలు ప్రజాదరణ పొందలేదు.

డి) ఈ కాలంలో చేసిన 42 వ సవరణ దేశ ప్రజాస్వామ్య చట్రాన్ని బలహీనపరిచింది.

www.bestsocialteacher.com

**14. భారత గాంధీ తన పదవీకాలంలో 'వామ పక్ష పంధా 'వైపు' ఎలా మళ్ళారు?** **2M**

జ. ఇందిరా గాంధీ తీసుకున్న దిగువ చర్యలు ఆమె వామపక్ష పంధా వైపుకు మళ్ళారనడానికి నిదర్శనం. అవి.

1. పేదరిక నిర్మూలనకు ఆమె ఎక్కువ ప్రాముఖ్యత ఇచ్చారు. గరీభీ హటావో అని నినాదాన్ని ఇచ్చారు.
2. వివిధ రంగాలలో ఎంచుకున్న లక్ష్యాలను సాధించడానికి 20 అంశాల కార్యక్రమాన్ని ప్రవేశపెట్టారు
3. రాజా భరణాలను రద్దు చేసారుd) బ్యాంకుల జాతీయం చేశారుఇ)
4. భూ సంస్కరణలు, ల్యాండ్ సీలింగ్ వంటి కార్యక్రమాలు చేపట్టారు.

**15. భాష ఆధారంగా భారత రాష్ట్రాలు ఎలా పునర్వ్యవస్థీకరించబడ్డాయి?** **2M**

జ. 1. రాష్ట్ర పునర్వ్యవస్థీకరణ కమిషన్ 1953 లో నియమించబడింది.
2. దీని సభ్యులు ఫజల్ అలీ, కె.ఎం.ఫణిక్కర్, హృదయనాథ్.
3. కమిషన్ యొక్క ప్రధాన కర్తవ్యం భాషా ప్రాతిపదికన రాష్ట్రాల ఏర్పాటు.
4. ఆధిపత్య లేదా శక్తివంతమైన జనాభా మాట్లాడే భాషలు మాత్రమే పరిగణించి రాష్ట్రాల పునర్వ్యవస్థీకరణ సూచించారు
5. ఈ కమిషన్ నివేదికపై రాష్ట్ర పునర్వ్యవస్థీకరణ చట్టం 1956 లో అమల్లోకి వచ్చింది.
6. 14 రాష్ట్రాలు, 6 కేంద్రపాలిత ప్రాంతాలు సృష్టించబడ్డాయి.

**16.** *"ప్రాథమిక విద్యకి, ప్రజారోగ్యానికి తక్కువ ప్రాధాన్యతను ఇవ్వడం పెద్ద లోపమని నిస్సందేహంగా పేర్కొనవచ్చు. ఇది భారతదేశాన్ని చాలా కాలం పాటు పీడిస్తూ ఉంటుంది. అదే సమయంలో నూతన శకాన్ని ఆరంభించిన చైనా, కొరియా భారతదేశంతో పోలిస్తే ఈ రెండు అంశాల్లో ఎంతో ప్రగతిని సాధించాయి."*

**పై పేరాను చదివి మీ అభిప్రాయాని వ్రాయండి.** **2M**

జ. 1. అవును. పై స్టేట్‌మెంట్‌తో నేను అంగీకరిస్తున్నాను.
2. ప్రాథమిక విద్య మరియు ప్రజారోగ్యం అభివృద్ధిలో చాలా ముఖ్యమైనవి.
3. కానీ దురదృష్టవశాత్తు, భారతదేశంలో ప్రభుత్వం వాటికి తక్కువ ప్రాధాన్యత ఇస్తోంది.
4. ఇప్పటి వరకూ ఆ రంగాలలో తీసుకున్న చర్యలు సరిపోవు.
5. ఈ రెండు రంగాలలో ప్రభుత్వం బలమైన చర్యలు తీసుకోవాలి.
అప్పుడు మాత్రమే మనం ప్రపంచంతో పోటీ పడగలం.

**17. 1967 ఎన్నికల తరువాత రాజకీయ వ్యవస్థలో పెద్ద మార్పులు ఏమిటి?** **4M**

జ 1. 1967 ఎన్నికలు భారత చరిత్రలో ఒక మైలురాయి.
2. కాంగ్రెస్ పార్టీ ఘోరంగా ఓడిపోయింది.
3. కాంగ్రెస్ విజేతలను ప్రభుత్వాన్ని ఏర్పాటు చేయడానికి అనుమతించింది.
4. దేశం బహుళపార్టీ వ్యవస్థ వైపు పయనిస్తున్నట్లు ఇది చూపించింది.
5. చాలా రాష్ట్రాల్లో, కాంగ్రెస్ సభ్యులు ప్రతిపక్ష పార్టీలకు ఫిరాయించారు.
6. కాంగ్రెస్ ప్రభుత్వం స్థానంలో సంయుక్త విదాయక్ దళ్ వచ్చింది.
7. మధ్యంతర కులాలు రాజకీయ అధికారాన్ని పొందాయి.
8. కొత్త ప్రాంతీయ రాజకీయ పార్టీలు పుట్టుకొచ్చాయి.

www.bestsocialteacher.com

